
"మొత్తం రెండు వేల మూడు వందలు వచ్చింది" అనుమానంగా మరొకసారి లెక్కించాడు కరుణాకరం. రెండు వేల మూడు వందలకి ఒక్కపైసా తక్కువా లేదు, ఎక్కువా లేదు. అప్పటికే కొంచెం అనవసరమనుకున్న, చాలా ఖర్చులని మినహాయించాడు. ప్రతిరోజు ఆఫీసుకి బస్సులో వెళ్తాడు. నెలకి వంద రూపాయలు అవుతుంది. మరో గంట ముందుగా బయలుదేరితే ఆ వందా మిగుల్తాయి. వెంటనే [illegible] తగ్గించాడు.



# బడ్జెట్

— ఆకెళ్ళ శివప్రసాద్

రెండు వేల రెండు వందలు. తనకి కటింగ్స్ పోను చేతికి వచ్చేది వద్దెనిమిది వందలు. ప్రతి నెల బొటాబొటిగా బండిని లాక్కొచ్చేవాడు. ఈనెల కొత్తగా 'అప్పు' చేయకపోతే తప్పేటట్టులేదు. అనలు మామూలు వరిష్థితులలో అయితే 'అమ్మ'కి ప్రతి నెల, పూజా పునస్కారాలకి, ఏ గుడికి వెళ్ళినా చేతి ఖర్చు ఉంటుందని ఇరవై రూపాయలు ఇచ్చేవాడు. ఊహించనట్టుగా ఆ ఖర్చు ఈనెల ఇరవై ఇరవైలు నాలుగొందలు అయ్యింది. దాంతో 'బడ్జెట్' తారుమారయ్యింది. క్షణం తల్లి మీద కోపం వచ్చింది. మరుక్షణం గుండె లోతుల్లో కలుక్కుమన్పించి, కళ్ళలో నీళ్ళు తిరిగి, జాలితో మనసు బరువెక్కింది. ఆరోజు ఎందుకో, నాలుక చివరిదాకా 'ఇవ్వడెందుకే?' అని అనాలనిపించింది.

కానీ-

ప్రత్యేకంగా ఆమెకంటూ తాను ఏమీ చేయలేకపోతున్నాడు. ఎప్పటినుండో తీనుకువెళ్ళమంటున్న కాశీ, ప్రయాగలకే డబ్బు కుదరక తీనుకువెళ్ళలేకపోతున్నాడు. 'శృంగేరీ' అయితే వెళ్ళే ఆలోచనే లేదు. అందుకే, శంకరాచార్యులు వారు శంకరమఠానికి వచ్చారు. వెళ్తానంది. కాదనలేకపోయాడు కరుణాకరం. తను దగ్గరున్న వది రూపాయలు ఇచ్చాడు. ఆమె తీనుకున్న వది రూపాయల్లో 'ఐదు' రూపాయలు మనవడు రవికి ఇచ్చి కొబ్బరికాయ తెమ్మంది. ఓ రెండు రూపాయలకి చిల్లర తీనుకురమ్మంది.

".... నువ్వు వెళ్తానంటే నా దగ్గర ఉన్నది ఇచ్చానమ్మా... రిక్షాలో వెళ్ళడానికి మిగిలిన డబ్బులు చాలతాయో లేదో..." అన్నాడు కరుణాకరం.

కొడుకువైపు ప్రేమగా చూసి-

"...దైవ దర్శనానికి వట్టి చేతులతో వెళ్తే ఏం బాగుంటుంది రా?... ఉన్న డబ్బుల్తో బన్సు మీద వెళ్తాన్లే..." అంది. వయనులో ఉన్నవాళ్ళే బన్సులో ప్రయాణం చేయడం కష్టం. మునలివాళ్ళు బన్సుల్లో ప్రయాణం అంటే 'నరకమే', అయినా తాను ఏం చేయగలడు?

"...నరే నీ ఇష్టమమ్మా... బన్సులు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు జాగ్రత్త..." అని చెప్పి ఆఫీనుకి వెళ్ళిపోయాడు. ఆఫీనుకి వెళ్ళిన రెండు గంటలకి ఆయాసంతో రొప్పుతూ కంగారుగా వచ్చాడు రవి-

"...నాన్నా... నాన్నమ్మ బన్సు దిగుతుంటే కాలు జారి వడిపోయింది..." అంటూ ఆ వార్త విన్న వెంటనే భయాందోళనలు ఒక్కసారిగా కమ్ముకున్నాయి. గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంభించింది. తన తల్లికి ఏమైనా అయితే? ఆత్రంగా ఇంటివైపు కదిలాడు. ఇంటికి చేరేనరికి, దగ్గర్లో ఉన్న హాన్పటల్లో కాలి మీద గాయమయినచోట బ్యాండేజీ కట్టారు. అనుకోకుండా జరిగేనరికి 'షాక్' తగిలి, స్పృహ తప్పిపోయిందామెకి.

సాయంత్రానికి స్పృహ వచ్చింది. అతి కష్టమ్మీద కళ్ళు తెరిచి- "... పూర్తిగా దిగకుండానే బన్సు వెళ్ళిపోయిందిరా..." అంటూ ఏదో చెప్పబోయింది 'తప్పు' చేసిందానిలా. ఆమెకి కొడుకు పరిస్థితి తెలును. తన భర్త పోయినప్పటి నుండి కరుణాకరమే అన్ని బాధ్యతలు నెత్తినవేనుకున్నాడు. పోయిన నంవత్సరమే చివరి చెల్లెలి పెళ్ళి కూడా చేశాడు. ఆ పెళ్ళికి చేసిన అప్పులు తీర్చడం కోనం, ఏడాది నుండి పండగలు వచ్చినా, వబ్బాలు వచ్చిన 'టాకీలు' వేనుకున్న బట్టలే వేనుకున్నాడు కానీ, కనీనం ఒక 'జత' బట్టలు కుట్టించుకోలేదు. ఒకవక్క అప్పులు తీరుస్తూ, మరోవక్క నెలవారీ ఖర్చులు నర్దుకువస్తున్నాడు. ఆ కారణంగానే ఖర్చు పెట్టిన పైసా పైసాకి లెక్క రాస్తూ, నెల ముందుగానే 'బడ్జెట్' తయారు చేనుకుంటున్నాడు. ఆ 'బడ్జెట్' ప్రకారమే ఖర్చు చేస్తున్నాడు.



ఇదెవరు చేస్తారు?

"అడుక్కుతినకపోతే, ఏ దయినా కూలిపని చేసుకొని బ్రతకరాదటోయ్" భిక్షగానికి నలహా యిచ్చాడు నుబ్బారావు.

"అందరూ కూలి వనికి ఎగబడితే మరి ఈపని ఎవరు చేస్తారు బాబయ్యా!" ముష్టివాని నమాధానం.

డి. పాపయ్య

[అనంతపురం]

మర్నాడు-

తల్లి కాస్త కోలుకున్నాక, వక్కవాటా వాళ్ళ దగ్గర రెండు వందలు అప్పు చేసి, హాన్పటల్ ఖర్చులు చెల్లించి, తల్లిని దగ్గర్లోనే ఉన్న, 'గవర్నమెంట్' హాన్పటల్లో ఎడ్మిట్ చేశాడు. ప్రైవేట్ హాన్పటల్లో రోజుకి రెండు వందలు భరించే స్థోమత లేక, 'హై ఫీవర్'లో ఉన్న తల్లిని గవర్నమెంట్ హాన్పటల్లో జాయిన్ చేశాడు. ఆ హాన్పటలో జాయిన్ చేయడాని క్కూడా ఓ కాంపౌండర్‌కి యాభై రూపాయలు చదివించాడు. గవర్నమెంట్ హాన్పటల్ అన్న పేరే కానీ, వాళ్ళు రాసే మందులు బైటే కొనుక్కోవలసి వస్తోంది. వార్డ్ బాయ్‌కి వదో, పాతికో ఇచ్చుకోవలసి వస్తోంది...

...కూడి, కూడి తలపోటు వస్తోందే తప్ప, ఖర్చు తగ్గేటట్టు కన్పించలేదు. మైనస్ నాలుగొందలు అని బడ్జెట్ వేసిన కాగితం క్రింద వేనుకుని, ఎవరి దగ్గరకి వెళ్తే అప్పు పుడ్తుందో అని ఆలోచనలో వడ్డాడు.

★ ★ ★

రెండు మూడురోజుల్లో 'నయం' అవుతుందనుకున్న జ్వరం వారం దాటినా తగ్గలేదు. ఎప్పుడు వంద డిగ్రీలకి తక్కువ టెంపరేచర్ ఉండట్లేదు. అందరిని 'చెక్' చేసినట్టే 'రోటీన్'గా చేస్తున్నారే తప్ప మునలావిడ అని కనీన శ్రద్ధ కూడా చూపించడం లేదు. గట్టిగా అడిగితే తీనుకు వెళ్ళిపొమ్మంటారేమోనన్న భయం. అర్థింపుతో అడిగితే-

".... మునలి మనిషి కదా... కోలుకోవడానికి టైం వడ్తుంది...." అంటూ వినుక్కుంటున్నారని.

వదిరోజులు గడిచాయి. మందుల కోనం, కాంపౌండర్ల 'లంచాల' కోనం తెలునున్నవాళ్ళందరి దగ్గర అప్పు చేశాడు. నహాయం చేస్తారని అన్పించిన ప్రతి ఒక్కరి దగ్గర అంతో ఇంతో అప్పు చేశాడు. చేసిన అప్పుల్ని లెక్కవేసి, వచ్చే ఆదాయం లోంచి తీసేస్తే మైనస్ ఫిగర్ భయపెడ్తోంది. బడ్జెట్ భయంకర రాక్షసిలా వణికిస్తోంది. తల్లి బెంగ ఒకవైపు, తీర్చవలసిన అప్పుల బెంగ మరోవైపు రాత్రి నిద్రని మింగిస్తున్నాయి. పిచ్చివాడిలా అయిపోయాడు. తన నిస్సహాయ స్థితికి తనని తానే నిందించుకుంటున్నాడు. ఖర్చుల 'నియంత్రణ'కి మార్గదర్శిలా అన్పించిన బడ్జెట్ లెక్కలు పెనుభూతాల్లా వెక్కిరిస్తున్నాయి. గుండెదడ పెరిగిపోయింది.

బాధ్యతలు చుట్టుకున్నప్పటి నుండి లెక్కలు వేసేవాడు. కానీ, ఇంతకుముందు ఎప్పుడూ భయపడనట్టు భయవడ్తున్నాడు!!

★ ★ ★

మరో వారం గడిచింది.

హఠాత్తుగా ఓరోజు-

అందకుండా పెరిగిపోతున్న బడ్జెట్ లెక్కలతోపాటు 'అమ్మ' కూడా అందకుండా వెళ్ళిపోయింది, కూడికల్ని, తీసివేతల్ని కరుణాకరానికి వదిలేసి! అప్పులు మిగిలాయి. ఆశవడ్డ అమ్మ మిగల్లేదు. రూపాయలు, పైనలు వికటంగా నవ్వుతున్నట్టు అన్పించింది. నెలరోజుల వరకు, ఎవరితోను, ఆఖరికి భార్యతో కూడా కరుణాకరం వల్లెత్తుమాట మాట్లాడలేదు. నిర్వేదంగా ఉండిపోయాడు. తెలునున్నవాళ్ళంతా ఏమైపోతాడో అని కంగారువడ్డారు!

★ ★ ★


మరో నెల గడిచింది. మనిషి కాస్త కోలుకున్నాడు. కర్మ సిద్ధాంతాన్ని అర్థం చేనుకున్నాడు. ఉన్నన్నాళ్ళు ఈ బాదరబందీలు తప్పవని తెలునుకున్నాడు. బాధగా, కాగితం అందుకున్నాడు. రోటీన్‌గా నెల ఖర్చులు వేయడం మొదలుపెట్టాడు. వరునగా చేయవలసిన ఖర్చులు రానుకుంటూ, అలవాటుగా 'అమ్మ' అని రాసేశాడు. గుళ్ళకి వెళ్ళినా దానధర్మాలకి వెళ్ళినా ఇచ్చే ఇరవై రూపాయలు వేసేశాడు. అంత రాశాకా, 'మిస్' అయిపోయిన వాటి కోనం కాగితం 'చెక్' చేస్తూ-

'అమ్మ' అని రాసిన దగ్గర ఆగిపోయాడు. వెర్రి బాధ గుండెని కుదిపేసింది. కన్నీళ్ళు కుంభవృష్టిలా అక్షరాలు చెదిరిపోతున్నాయి.

భరించలేనట్టుగా అయిపోయి, చేతిలో ఉన్న కాగితాన్ని ఉండ చుట్టి విసిరేశాడు.

"...ఛీ... వెధవ బ్రతుకు... లెక్కల బ్రతుకయిపోయింది... బ్రతికున్నన్నాళ్ళు లెక్కలు... బ్రతికున్నా వాళ్ళెందరి ఖర్చుల లెక్కలు... బ్రతికున్నా వాళ్ళు ఎంత మందిని లెక్కలు..."

ఆ తరువాత- ఎప్పుడు కరుణాకరం బడ్జెట్ వేయలేదని, కనీనం 'బడ్జెట్' గురించి ఆలోచించలేదు. ప్లస్సో, మైనస్సో జీవితం సాగుతూనే ఉంటుంది అనుకున్నాడు చాలాసార్లు!!! ●



భిక్షగాడు బయట నిలబడి అరుస్తున్నాడు.

"అమ్మా భిక్షం....."

"వనిలో ఉన్నాను. అక్కడ పెట్టివెళ్లు" బదులిచ్చిందా ఇల్లాలు.

-రఘు

నిజామాబాద్